



# కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)






Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 274 | శనివారం 01- నవంబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695

## అనర్హత పిటిషన్ పై గడువు కోరిన స్పీకర్



2 లో

న్యూస్ డెస్క్ ,31 అక్టోబర్ (క్రాంతి న్యూస్): అనర్హత పిటిషన్ తంతు ఎప్పటికీ తెగేలా లేదు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలకు, నోటీసులు ఇచ్చారు. ఇందులో 8 మంది స్పందించారు.

## భారత్ బలం తెలిసొచ్చింది
### : పాక్‌పై మోదీ వ్యాఖ్యలు



2 లో

చరిత్ర రాయడంలో సమయం వృథా చేయకూడదని, దానిని సృష్టించాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విశ్వసించారు. దానికి తగ్గట్టే భారతదేశాన్ని ఏకంచేసి ఆయన చరిత్ర సృష్టించారని కొనియాడారు. గుజరాత్‌లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు.

"స్వాతంత్ర్యం తర్వాత 550 సంస్థానాలను ఏకం చేసి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేశారు. ఆయనకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ దార్శనికత అత్యంత ముఖ్యమైంది. దానిని మేం సమర్థిస్తాం.

# పేదల శాపాలు కాంగ్రెస్ పార్టీకి
# ఉరి తాడై చుట్టుకుంటాయి : కేటీఆర్

- రేవంత్ రెడ్డి పేదల ఇళ్లు నేలమట్టం చేశారు - షేక్‌పేట్ రోడ్‌షోలో కేటీఆర్ ఆగ్రహం
- జీవో 58, 59 కింద లక్షా 50 వేల మందికి కేసీఆర్ ఇచ్చిన పట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపణ
- ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూల్చడమా?
- రేవంత్ పాలనలో రియల్ ఎస్టేట్, పరిశ్రమలు, ఆటో రంగం కుప్పకూలింది
- కేసీఆర్ పది ఏళ్లలో తెలంగాణను నంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టారు
- హైదరాబాద్ అభివృద్ధి కేసీఆర్ హయాంలోనే సాధ్యమైందని, 42 ఫ్లై ఓవర్లు నిర్మించామన్నారు కేటీఆర్
- మోసం చేసిన దొకేబాజ్ కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి - జూబ్లీహిల్స్ ప్రజలకు కేటీఆర్ పిలుపు



2 లో

రాష్ట్రంలో కొన్ని వేల మంది పేదలకు చెందిన ఇండ్లను రేవంత్ రెడ్డి నేలమట్టం చేసిండు.. ఆ పేదల శాపాలు కాంగ్రెస్ పార్టీకి ఉరి తాడై చుట్టుకుంటాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. షేక్‌పేట్ డివిజన్‌లో నిర్వహించిన రోడ్‌షోలో కేటీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు మద్దతుగా ప్రసంగించారు.

జీవో నంబర్ 58, 59 కింద హైదరాబాద్ నగరంలో లక్షా 50 వేల మంది పేదలకు కేసీఆర్ పట్టాలిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా ఒక్క పట్టా ఇవ్వలేదు. పేదలను ఆదుకోలేదు. ఒక్క జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే మూడున్నర వేల మందికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారు కేసీఆర్. లక్ష ఇండ్లు హైదరాబాద్‌లో కట్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లైనా కట్టారా..? ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమా..? హైడ్రా పేరు మీద మీ బస్తీల్లోకి బుల్డోజర్లు పంపుతున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ గరీబోళ్ల ఇండ్ల మీదకు బుల్డోజర్లు పంపుతున్నారు రేవంత్ రెడ్డి. ఇందిరా గాంధీ గరీబీ హటావో అని నినాదం చేశారు. ఇవాళ రేవంత్ ఇల్లు లేకుండా బయటకు మెడలు పెట్టి నూకుతున్నాడు. పేదలకు చెందిన కొన్ని వేల ఇండ్లు నేలమట్టం చేసిండు రేవంత్ రెడ్డి. ఆ పేదల శాపాలు కాంగ్రెస్ పార్టీకి ఉరి తాడై చుట్టుకుంటాయి అని కేటీఆర్ అన్నారు. అన్ని రంగాల్లో టాప్‌లో ఉండే తెలంగాణ నేడు దిగజారింది. సంపద సృష్టించడంలో నంబర్ వన్‌లో ఉన్న తెలంగాణలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నాశనం చేసిండు. ఆటో అన్నలను దెబ్బతీశారు. 162 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. పరిశ్రమలు పారిపోతున్నాయి. పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. అదే కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు 10 లక్షల ఉద్యోగాలు ఐటీలో సృష్టించారు. ఇంత అద్భుతంగా కేసీఆర్ పని చేసి నంబర్ వన్ చేశారు. రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణ చివరి ర్యాంకులో ఉంది అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

## ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా ప్రజా విజయోత్సవాలు
### అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష



2 లో

## మావోల అంతం మీ వల్ల కాదు



3 లో

## మళ్ళీ అవే మాటలు, అవే హామీలు
### బీహార్ లో బీజేపీ మేనిఫెస్టో



3 లో

## గంగిరెద్దుకైనా ఓటేయండి..
### కానీ కాంగ్రెస్‌కు మాత్రం ఓటేయొద్దు..
### నిరుద్యోగ యువతి వేడుకోలు



2 లో

రేవంత్ రెడ్డి సర్కార్‌పై నిరుద్యోగ అభ్యర్థులు పోరుబాట పట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 13 మంది నిరుద్యోగ అభ్యర్థులు బరిలో దిగారు. వీరంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతున్నారు. నిరుద్యోగులకు ఎన్నో ఆశలు చూపి.. నిలువునా మోసం చేశారని ధ్వజమెత్తుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని నిరుద్యోగ అభ్యర్థులు ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సచ్చిపోయి..
# బీజేపీని గెలిపించింది

- బీజేపీ- బీఆర్ఎస్ ది ఫెవికాల్ బంధం - రేవంత్ రెడ్డి
- జూబ్లీహిల్స్ అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోంది
- కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తెలంగాణకు ఏం చేశారు?
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు సీఎం రేవంత్ మద్దతు
- సానుభూతి ముసుగులో ఓట్లు అడుగుతుంది - బీఆర్ఎస్‌పై రేవంత్ విమర్శలు
- 'నవీన్ గెలిస్తే అభివృద్ధి నేను చూపిస్తా' -జూబ్లీహిల్స్ ప్రజలకు సీఎం రేవంత్ పిలుపు

గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సచ్చిపోయి బీజేపీని గెలిపించిందని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు బీజేపీకి ఓటేసి తెలంగాణలో 8 మంది ఎంపీలను గెలిపించారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని.. ఆ రెండు పార్టీలది ఫెవికాల్ బంధమన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి జూబ్లీహిల్స్ అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు.



2 లో

## సినీ కార్మికులను దోచి, సన్మానాలు



3 లో

## జూబ్లీహిల్స్ మొత్తం రౌడీలతో నిండిపోయింది



3 లో

## హత్య కేసులో
# సంచలన తీర్పు



2 లో

10 ఏళ్ల తర్వాత వెలువడిన తీర్పు . 2015 నవంబర్ 17 న ఆంధ్రప్రదేశ్ చిత్తూరు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన దారుణం ఏపీని ఉలిక్కిపడేలా చేసింది . అప్పటి మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త మోహన్ ని అత్యంత దారుణంగా కాల్చి చంపారు. అయితే ఇందులో 5 గురికి మరణ శిక్ష విధిస్తూ కోర్టు తీర్పును ఇచ్చింది. ఇందులో ప్రధాన నిందితుడు మేయర్ భర్త మేనల్లుడు చంద్రశేఖర్ అలియాస్ చింటు, ఎం. వెంకటాచలపతి,జయప్రకాశ్ రెడ్డి, వెంకటేశ్,మంజునాథ్, వీళ్లకు ఉరి శిక్షని విధించారు. ఇతర నిందితులు, మిగతా 18 మంది (ఏ6 నుంచి ఏ23)పై కేసు కొట్టివేయబడింది. ఏది ఏమైనా ఒక మనిషిని చంపడం అనేది అత్యంత దారుణమైన పని. మనకు బాడీలో దేవుడు ముందు నోరిచ్చాడు, ఆ తర్వాత చేతులిచ్చాడు, ముందు మాట్లాడుకోవడానికి . సో ఎలాంటి సమస్య ఉన్నా మాట్లాడి పరిష్కరించడం ఉత్తమం. అంతే కానీ దాడులు, హత్యలు కరెక్ట్ కాదు. చంపిన వాళ్ళ కుటుంబాలు రోడ్డున పడుతాయి, చనిపోయిన వాళ్ళ కుటుంబాలు రోడ్డున పడుతాయి.

## భవనాలు కాదు..
# పిల్లల భద్రతే ముఖ్యం
### : ఎంపీ ఈటల రాజేందర్



ప్రభుత్వం కేవలం భవనాలు నిర్మించడం కాకుండా, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు భద్రతా భరోసా కల్పించాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. భీమదేవరపల్లి మండలం వంగర గురుకుల పాఠశాలలో ఆత్మహత్యకు పాల్పడ్డ విద్యార్థిని శ్రీ వర్షిత కుటుంబాన్ని హుజురాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి ఆయన పరామర్శించారు. ఆ కుటుంబాన్ని ఓదార్చి వారికి భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా ఈటల రాజేందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలలో చురుకుగా ఉండి టాపర్ విద్యార్థిని అయిన శ్రీ వర్షిత ఆత్మహత్యపై తల్లిదండ్రులకు ఎన్నో అనుమానాలు ఉన్నాయని, వాటిని ప్రభుత్వం నివృత్తి చేయాలని కోరారు.

## అజారుద్దీన్ మంత్రి పదవి ఉంటుందా, ఊడుతుందా..?



3 లో

# పేదల శాపాలు కాంగ్రెస్ పార్టీకి ఉరి తాడై చుట్టుకుంటాయి : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

**మోసం చేసిన దోకేబాజ్ కాంగ్రెస్‌కు బుద్ధి చెబుదాం.. జూబ్లీహిల్స్ ప్రజలకు కేటీఆర్ పిలుపు**

కొడుతున్నామా మళ్లీ జూబ్లీహిల్స్.. మీ జోష్ ఉత్సాహం చూస్తుంటే గెలుపు పక్కా మెజార్టీ ఏందనేది తేలాలి. మోసం చేసిన దోకేబాజ్ కాంగ్రెస్‌కు బుద్ధి చెబుదాం. సరిగ్గా 2014 జూన్ నెలలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి కొట్లాడితే రాష్ట్రం వచ్చింది. నాడు ఏ పరిస్థితి ఉండేనో గుర్తుకు తెచ్చుకోవాలి. 2014లో మనకు రాష్ట్రాన్ని రూ. 85 వేల కోట్ల అప్పుతో అప్పజెప్పారు. నాడు కరెంట్ లేదు. ఇనర్వర్టర్ లేని దుకాణం, జనరేటర్ లేని అపార్ట్‌మెంట్ లేదు హైదరాబాద్ నగరంలో మంచినీళ్ల గోసతో అప్పజెప్పారు. కేసీఆర్ కుటుంబ పెద్దగా ఈ రాష్ట్రం బాగాలేదని చెప్పలేదు. కష్టాలు కన్నీళ్లను తట్టుకుని కేసీఆర్ నిలబడ్డారు. ఎన్ని కష్టాలు, సమస్యలు ఉన్నా వాటిని పరిష్కారం చేసుకుంటూ ముందుకు పోయారు. పదేండ్లలో ఈ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. 2014లో తలసరి ఆదాయం లక్ష రూపాయాలు ఉండే. కానీ 2023లో ఇండియాలోనే నంబర్ వన్ రాష్ట్రంగా ఎదిగి తలసరి ఆదాయాన్ని 3 లక్షల 87 వేల రూపాయాలకు తీసుకెళ్లారు అని కేటీఆర్ గుర్తు చేశారు.

కేసీఆర్ కరెంట్ సమస్యను పరిష్కరించి 24 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను అందించారు. గ్రామాల్లో చెరువులు బాగు చేసి, గోదావరి, కృష్ణా నీళ్లు వ్యవసాయానికి అందించారు. హైదరాబాద్‌లో 42 ఫ్లై ఓవర్లు కట్టి అభివృద్ధి చేశారు. దేశంలోనే నంబర్ వన్‌గా నిలబెట్టారు. 1022 గురుకులాలు స్థాపించారు. పేద విద్యార్థులందరికీ కడుపు నిండా అన్నం పెట్టి చదువు చెప్పించారు. షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలను అమలు చేశారు. పసిబిడ్డ నుంచి పండు ముసలి వరకు అందర్నీ ఆదుకున్నారు. ప్రతి ఒక్కరికి ఏదో ఒకరమైన మేలు చేసే ప్రయత్నం చేశారు. కానీ అన్యాయం చేయలేదు అని కేటీఆర్ తెలిపారు.

2023 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు ఇవ్వలేదు హైదరాబాద్‌లో. కేసీఆర్‌కు జై కొట్టి.. మాగంటి గోపీనాథ్‌ను గెలిపించారు జూబ్లీహిల్స్‌లో. మరి దురదృష్టావశాత్తూ అనారోగ్య సమస్యలతో మన మధ్యలో లేకుండా పోయారు గోపన్న. ఇవాళ మాగంటి సునీతను ఆశీర్వదించి గెలిపిస్తారని విశ్వసిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు.

ఈ రెండేండ్లలో ఏవరికి అన్న మంచి జరిగిందా..? వాగ్దానాలు అమలయ్యాయో లేదో గుర్తు చేసుకోండి. అర చేతిలో స్వర్గం చూపించి అడ్డగోలు హామీలిచ్చి రైతులను, మహిళలను మోసం చేశారు. కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చారు. పదేండ్ల మా పరిపాలన మీ ముందు ఉంది. రెండేండ్ల కాంగ్రెస్ పాలన మీ ముందుంది. ఎవరి పాలనలో మంచి జరిగిందో ఆలోచించి ఓటేయండి. కాంగ్రెస్ ఓటేసేందుకు ఒక్క కారణం కూడా లేదు. ఒక్క ఆడబిడ్డకైనా 2500 అందాయా..? 4 వేల పెన్షన్, తులం బంగారం ఇచ్చారా..? స్కూటీలు ఇచ్చారా..? కరెంట్ కూడా చక్కగా ఇస్తలేరు. 20 వేల లీటర్ల వరకు ఫ్రీ వాటర్ ఇచ్చారు కేసీఆర్. ఈ ప్రభుత్వం వచ్చాక నీటి బిల్లులు వస్తున్నాయి. పేదలకు పథకాలు ఇచ్చే తెలివి లేదు కాంగ్రెస్ ప్రభుత్వానికి. కేసీఆర్ మతం పేరు మీద రాజకీయాలు చేయలేదు. బతుకమ్మకు కేసీఆర్ చీరలు ఇచ్చే వారు. కాంగ్రెస్ పాలనలో చీరల్లేవు. రంజాన్ తోఫా వచ్చేది. ఇప్పుడు లేదు. క్రిస్మస్ కానుక కూడా వస్తలేదు. రెండేండ్ల నుంచి ఒక్క హామీ కూడా అమలు కాలేదు అని కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా ప్రజా విజయోత్సవాలు: అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష

తెలంగాణ రైజింగ్‌తో పాటు తెలంగాణ ఆవిర్భావం, అభివృద్ధి అంశాలు కలగలిపి ఒక సమగ్ర ప్రణాళికతో ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా ప్రజా పాలన జయోత్సవాలు నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ప్రజా పాలన విజయోత్సవాల నిర్వహణపై ప్రభుత్వ సలహాదారు కే కేశవరావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆవిర్భావం ఎలా సాధించాం, కొత్త రాష్ట్రంలో ఎన్ని విజయాలు నమోదు చేశాం, భవిష్యత్తు లో తెలంగాణ రాష్ట్రం ఏం సాధించబోతుంది అనే విషయాలను ప్రపంచానికి వివరించే విధంగా కార్యక్రమాలు ఉండాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. పెట్టుబడిదారులను ఈ విజయోత్సవానికి ఆహ్వానిస్తున్నామని అన్నారు. పెద్ద ఎత్తున ఎంఓయూలు జరిగేలా వాతావరణం ఉండాలని సూచించారు. దుబాయ్ ఫెస్టివల్ పూర్తిగా దుబాయ్ పట్టణానికి దూరంగా జరుగుతుంది, అదే పద్ధతిలో మన రాష్ట్రంలోనూ ఫ్యూచర్ సిటీలో కొన్ని ప్రదర్శనలు ఏర్పాటు చేసేందుకు అధికారులు ఆలోచన చేయాలని డిప్యూటీ సీఎం అన్నారు.

సీనియర్, జూనియర్ అధికారులతో కలిపి కమిటీలు వేయాలని ప్రణాళిక ప్రకారం పనులు విభజించుకుని నాణ్యతతో సకాలంలో అనుకున్న ప్రణాళికను అమలు చేసేలా ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరం, తెలంగాణ రాష్ట్రం, మూసీ పునర్జీవనం, ఫ్యూచర్ సిటీ, ఇప్పటికే అనేక పరిశ్రమలను తెలంగాణ ఆకర్షిస్తోంది, భవిష్యత్తు తెలంగాణ ఎలా ఉండబోతుందో ఈ వేడుకల్లో ప్రపంచానికి చూపించే విధంగా ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు, స్పెషల్ సి ఎస్ జయేశ్ రంజన్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, వివిధ విభాగాల కార్యదర్శులు, సమాచార పౌర సంబంధాల కమిషనర్ సిహెచ్ . ప్రియాంక, సీనియర్ ఐఏఎస్ అధికారులు పాల్గొన్నారు.

# భవనాలు కాదు.. పిల్లల భద్రతే ముఖ్యం : ఎంపీ ఈటల



ప్రభుత్వం కేవలం భవనాలు నిర్మించడం కాకుండా, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు భద్రతా భరోసా కల్పించాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. భీమదేవరపల్లి మండలం వంగర గురుకుల పాఠశాలలో ఆత్మహత్యకు పాల్పడ్డ విద్యార్థిని శ్రీ వర్షిత కుటుంబాన్ని హుజురాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి ఆయన పరామర్శించారు. ఆ కుటుంబాన్ని ఓదార్చి వారికి భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా ఈటల రాజేందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గురుకుల పాఠశాలలో చురుకుగా ఉండి టాపర్ విద్యార్థిని అయిన శ్రీ వర్షిత ఆత్మహత్యపై తల్లిదండ్రులకు ఎన్నో అనుమానాలు ఉన్నాయని, వాటిని ప్రభుత్వం నివృత్తి చేయాలని కోరారు. అదేవిధంగా శ్రీ వర్షిత ఆత్మహత్యకు బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లోని విద్యార్థులకు ఒత్తిడిని దూరం చేసే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. కళాశాలల్లో సరైన సిబ్బంది, వార్డెన్లు లేక గందరగోళం నెలకొందని ఆయన మండిపడ్డారు. శ్రీ వర్షిత తల్లిదండ్రులు తమ కూతురుపై ఎన్నో ఆశలు పెట్టుకుని రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పిస్తే వారి ఆశలు అడియాసలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతులను ఆదుకోవాలి...

తుఫాన్ ప్రభావంతో రైతులు అల్లకల్లోలం అయ్యారని ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. హుజురాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామంలో కౌలు రైతుల ధాన్యం వరదలో కొట్టుకుపోవడం తనను ఎంతో బాధించిందని ఆందోళన వ్యక్తం చేశారు. "రైతు ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం" అని చెప్పుకునే ఈ ప్రభుత్వం రైతులను అన్ని రకాలుగా ఆదుకోవాలని ఆయన కోరారు.తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయి రెండు రోజులు గడుస్తున్నా, ఇప్పటివరకు రైతులను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటివరకు రైతులకు భరోసా కల్పించడం గానీ, పంట నష్టాలను అంచనా వేయడం గానీ చేయకపోవడం శోచనీయమన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు తగిన ఆర్థిక సహాయం అందించాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. వరి పంటకు ఎకరాకు 25,000 వేలు, పత్తి పంటకు ఎకరాకు 40,000 వేలు తక్షణమే చెల్లించారని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# భారత్ బలం తెలిసొచ్చింది: పాక్‌పై మోదీ వ్యాఖ్యలు

చరిత్ర రాయడంలో సమయం వృథా చేయకూడదని, దానిని సృష్టించాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విశ్వసించారు. దానికి తగ్గట్టే భారతదేశాన్ని ఏకంచేసి ఆయన చరిత్ర సృష్టించారని కొనియాడారు. గుజరాత్‌లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు.

"స్వాతంత్ర్యం తర్వాత 550 సంస్థానాలను ఏకం చేసి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేశారు. ఆయనకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ దార్శనికత అత్యంత ముఖ్యమైంది. దానిని మేం సమర్థిస్తాం. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల మాదిరిగానే ఏక్తా దివస్‌ను జరుపుకొంటున్నాం. భారతీయులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది. విభజన శక్తులకు దూరంగా ఉండాలి. దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పుగా పరిణమించింది. నక్సల్స్ ఏరివేత కోసం ఎన్నో ఆపరేషన్స్ చేశాం. నక్సలిజం మూలాలను సమూలంగా పెకిలిస్తాం. కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో కలపాలని పటేల్ ఆకాంక్షించారు. దానిని నెహ్రూ గౌరవించలేదు. పటేల్, అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించింది. ఆయన దూరదృష్టిని మరిచిపోయింది.

కాంగ్రెస్ చేసిన తప్పు వల్లే కశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించింది. దానివల్ల కశ్మీర్, దేశంలో అశాంతి నెలకొంది. ఉగ్రవాదాన్ని దాయాది దేశం పెంచి పోషించింది. ఇంత జరిగినా ఉగ్రవాదుల ముందు కాంగ్రెస్ తలవంచింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసింది. మన దేశం నిజమైన బలం ఏంటో ఆ ఉగ్రవాదులకు తెలిసింది. దేశ ఐక్యతను బలోపేతం చేసే చర్యలను ప్రోత్సహించాం. ఆయన ఆకాంక్షలను మేం గౌరవించాం. అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటుంటే కొందరికి బాధగా ఉంటుంది. దేశం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేద్దాం" అని మోదీ మాట్లాడారు. పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం, స్టాంపు విడుదల చేశామని వెల్లడించారు. ఈ రోజు పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివస్‌ను పురస్కరించుకొని ప్రత్యేక పరేడ్ ఏర్పాటుచేశారు. ఇందులో సైనిక దళాల కవాతు ఆకట్టుకుంది.

# అనర్హత పిటిషన్ పై గడువు కోరిన స్పీకర్

న్యూస్ డెస్క్ ,31 అక్టోబర్ (క్రాంతి న్యూస్): అనర్హత పిటిషన్ తంతు ఎప్పటికీ తెగేలా లేదు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలకు, నోటీసులు ఇచ్చారు. ఇందులో 8 మంది స్పందించారు. నలుగురి విచారణ కూడా అయిపోయింది. ఇందులో దానం నాగేందర్, కడియం శ్రీహరి స్పందించలేదు. అసలు నాకు అర్థం కాదు స్పీకర్ గారికి నిజంగా దీని మీద తీర్పు ఇవ్వాలంటే ఇన్ని రోజులు కావాలా..? పార్టీలో జాయిన్ అవుతున్నట్లు, కండువాలు కప్పుకుంటున్నట్లు , పార్టీలో జాయిన్ అవుతున్నాం అని చెప్పినట్లు వీడియో బైట్లున్నాయి. స్వయంగా చేరినవాళ్లే అభివృద్ధి అనో , ఇంకో వేరే అనో వాళ్లే చెప్తున్న వీడియోలు కూడ ఉన్నాయి. దీనికి ఇన్నిసార్లు కోర్టు ఆర్డర్లు, వాయిదాల మీద వాయిదాలు. ఇవన్నీ డ్రామాలు కాకపోతే ఏముంది. మొత్తం మీద తెలంగాణలో స్పీకర్ నిర్ణయం వచ్చిన తర్వాత, ఉప ఎన్నికలు తప్పేలా లేవు .

# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం



తెలంగాణ ప్రభుత్వ క్యాబినెట్ లోకి మరో కొత్త మంత్రి యాడ్ అయ్యారు . ఇంకా పోర్టుపోలియో ఎదనేది డిసైడ్ చెయ్యలేదు. క్రికెటర్ కమ్ పొలిటీషియన్ అయిన అజారుద్దీన్ గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం. 1963 ఫిబ్రవ 8 న అజారుద్దీన్ హైదరాబాద్ లో జన్మించారు. అబిడ్స్ లోనే ఆల్ సెయింట్స్ స్కూల్ లో స్కూల్ ఎడ్యుకేషన్ కంప్లీట్ చేసారు. నిజం కాలేజీలో బీకాం చేశారు.1984 లో అంతర్జాతీయ క్రికెట్లో అడుగు పెట్టాడు. మన ఇండియన్ టీంకి కెప్టెన్ గా కూడా చేశాడు 1989 లో .16 ఏళ్ల క్రికెట్ జీవితంలో 99 టెస్టులు,334 వన్డేలు ఆడారు అజారుద్దీన్. 2009 లో కాంగ్రెస్ పార్టీలో చేరి మొరాబాద్ నుండి ఎంపీగా గెలిచారు. 2018 లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కూడా పనిచేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి నిర్వహించబోతున్నారు.

# యువ అమెరికన్ల కలలను కాజేశారు!




భారత్‌పై అమెరికా ప్రభుత్వం మరోసారి తన అక్కసును వెళ్లగక్కింది. హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్‌ని కొన్ని కంపెనీలు దుర్వినియోగం చేస్తున్నాయని ఆరోపిస్తూ అమెరికా కార్మిక శాఖ శుక్రవారం ఓ కొత్త యాడ్‌ని విడుదల చేసింది. అమెరికన్ల ఉద్యోగాలను విదేశీ ఉద్యోగులు ముఖ్యంగా భారతీయులు కొల్లగొడుతున్నట్లు సోషల్ మీడియాలో విడుదల చేసిన వీడియోలో కార్మిక శాఖ ఆరోపించింది. యువ అమెరికన్ల కలలను విదేశీయులు కాజేశారని, హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్‌ని దుర్వినియోగం చేస్తూ యువ అమెరికన్ల స్థానంలో విదేశీ ఉద్యోగులను కంపెనీలు నియమించుకుంటున్నాయని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కార్మిక శాఖ ఆరోపించింది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కార్మిక శాఖ మంత్రి లోరీ షావేజ్-డీరేమర్ నాయకత్వంలో హెచ్-1బీ వీసాల దుర్వినియోగానికి పాల్పడుతున్న కంపెనీలను జవాబుదారీ చేస్తున్నట్లు పోస్టు పేర్కొంది. అమెరికా ప్రజల అమెరికన్ స్వప్నాన్ని తిరిగి సాకారం చేసుకునేందుకు చర్యలు చేపట్టినట్లు కార్మిక శాఖ పేర్కొంది.అమెరికన్లకు ఉద్యోగాలలో ప్రాధాన్యం ఇవ్వాలన్న ట్రంప్, షావేజ్ నినాదాన్ని ప్రస్తావించింది. హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్‌పై ఆడిట్‌ని కార్మిక శాఖ చేపట్టిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.

# తెలంగాణలో ఎనిమిది మంది ఐఏఎస్‌ల బదిలీ




తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఎనిమిది మంది ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఫ్లాగ్‌షిప్ అభివృద్ధి, సంక్షేమ పనుల అమలు విభాగం ప్రత్యేక సీఎస్‌గా సవ్యసాచి ఘోష్ నియమితులయ్యారు. అలాగే, సంక్షేమశాఖ ప్రత్యేక సీఎస్‌గానూ ఆయన కొనసాగనున్నారు. గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్‌గా అనితా రామచంద్రన్‌కు అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. రవాణాశాఖ కమిషనర్‌గా కె.ఇలంబర్తిని నియమించిన ప్రభుత్వం.. పశుసంవర్ధక శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను ఆయనకు అప్పగించింది.

మెట్రోపాలిటన్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శి బాధ్యతలు సీఎస్ వద్దే ఉంచింది. జీఏడీ కార్యదర్శిగా ఇ.శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు ఇచ్చింది. టీజీ ఆయిల్‌ఫెడ్ ఎండీగా యాస్మిన్ బాషాకు అదనపు బాధ్యతలు అప్పగించిన సర్కార్.. ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా జి.జితేందర్‌రెడ్డిని నియమించింది. అలాగే, ఎస్సీ సహకార సంస్థ ఎండీగా ఆయనకు అదనపు బాధ్యతలను అప్పగించింది. అభివృద్ధి సంక్షేమ పనుల అమలు విభాగం ప్రత్యేక కార్యదర్శిగా సైదులుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సచ్చిపోయి.. బీజేపీని గెలిపించింది: సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి



తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డి తెలంగాణకు ఒక్క పైసా అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణ, జూబ్లీహిల్స్‌కు ఏం చేశారని బీజేపీ నేతలు ఇక్కడికి వచ్చి ఓట్లు అడుగుతారని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా శుక్రవారం వెంగళరావు నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా సీఎం రేవంత్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామనే నమ్మకం ఉందన్నారు. రాజకీయాల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయని.. అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చన్నారు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలని.. మనకోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందని అన్నారు.

"జూబ్లీహిల్స్‌లో సెంటిమెంట్ పేరుతో ఆశీర్వదించాలంటూ బీఆర్ఎస్ ముందుకొచ్చింది. 2007లో పేద ప్రజల ఆశాజ్యోతి పీజేఆర్ చనిపోయారు. పీజేఆర్ అకాల మరణంతో ఆనాడు ఎన్నిక ఏకగ్రీవం చేశారు. పీజేఆర్ గౌరవార్థం రాజకీయ వైరుద్ధ్యాన్ని పెట్టి ఎన్నిక ఏకగ్రీవానికి చంద్రబాబు సహకరించారు. కానీ పీజేఆర్ కుటుంబంపై పోటీకి బీఆర్ఎస్ అభ్యర్థిని నిలబెట్టింది. ఇవాళేమో సానుభూతి పేరుతో ఓట్లు బీఆర్ఎస్ ఓట్లు అడుగుతుంది. ఈ దుష్ట సాంప్రదాయాన్ని తీసుకొచ్చింది బీఆర్ఎస్ నేతలు కాదా..? పీజేఆర్ కుటుంబపైనే అభ్యర్థిని నిలబెట్టిన బీఆర్ఎస్ కు ఇప్పుడు సానుభూతి ఓట్లు అడిగే హక్కు ఉందా..? అని రేవంత్ ప్రశ్నించారు.

కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కూడా బీఆర్ఎస్ సానుభూతి ముసుగులో గెలవాలని చూసిందని.. కానీ శ్రీగణేష్ తోనే కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యమని ప్రజలు అతడికి పట్టం కట్టారని అన్నారు. నాకు కుడి భుజంగా నవీన్ గెలుపును ఇవ్వండి.. అభివృద్ధి నేను చూపిస్తానన్నారు. రాబోయే 40 ఏళ్లు మీకు నవీన్ అండగా ఉంటాడని.. అతడిని భారీ మెజారిటీతో గెలిపియ్యండని విజ్ఞప్తి చేశారు. ఓట్ల కోసం బీఆర్ఎస్ నేతలు వస్తే కర్రుకాల్చి వాత పెట్టండని అన్నారు.

# భారత సైనికులను అవమానిస్తారా?.. సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలని బండి సంజయ్ డిమాండ్

జూబ్లీహిల్స్ ప్రచారంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ పై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ పేరు ప్రస్తావిస్తూ సీఎం చేసిన వ్యాఖ్యలపై బండి సంజయ్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ పెట్టారు. "జూబ్లీహిల్స్‌లో భారత్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆయన పాకిస్తాన్ మనపై దాడి చేసింది, కానీ భారత్ స్పందించలేదు అని చెప్పి దేశ గౌరవాన్ని దెబ్బతీశారు. సీఎం వ్యాఖ్యలు పాకిస్తాన్‌లో ఉగ్రశిబిరాలను ధ్వంసం చేసిన మన సైనికుల ధైర్యసాహసాలకే అవమానం. భారతదేశంలోని ప్రతి వీధి మన జవాన్ల సాహసంపై గర్వంతో నిండింది. ఆపరేషన్ సింధూర్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతోంది.. ఇది ఉగ్రవాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కఠిన చర్యకు ప్రతీక. భారత ప్రజలకు, దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన సైనికులకు సీఎం రేవంత్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి" అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# గంగిరెద్దుకైనా ఓటేయండి.. కానీ కాంగ్రెస్‌కు మాత్రం ఓటేయొద్దు.. నిరుద్యోగ యువతి వేడుకోలు



రేవంత్ రెడ్డి సర్కార్‌పై నిరుద్యోగ అభ్యర్థులు పోరుబాట పట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 13 మంది నిరుద్యోగ అభ్యర్థులు బరిలో దిగారు. వీరంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతున్నారు. నిరుద్యోగులకు ఎన్నో ఆశలు చూపి.. నిలువునా మోసం చేశారని ధ్వజమెత్తుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని నిరుద్యోగ అభ్యర్థులు ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇక ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నిరుద్యోగ యువతి ఆస్మా తన ప్రచారంలో దూకుడు పెంచారు. నిరుద్యోగ అభ్యర్థుల మద్దతుతో నియోజకవర్గం వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గంగిరెద్దుకైనా ఓటు వెయ్యండి కానీ కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఓటు వేయొద్దని.. జూబ్లీహిల్స్ ఓటర్లను అభ్యర్థిస్తున్నట్లు ఆస్మా తెలిపారు. ఎందుకంటే కాంగ్రెస్ పాలన అంటే నికృష్టమైన పాలన. మళ్లీ హస్తం గుర్తుకు ఓటేస్తే హ్యాండ్ ఇవ్వడం ఖాయమన్నారు. ఈ ఒక్కసారి మాకు అవకాశం ఇవ్వండి.. టార్చ్ లైట్‌కు ఓటేస్తే మీ జీవితాల్లో వెలుగు వస్తది అని ఆస్మా తన గుర్తును ఓటర్లకు తెలియజెప్పారు.

# ఆరెస్సెస్‌ను నిషేధించాల్సిందే..! ఖర్గే కీలక వ్యాఖ్యలు



దేశంలో ఎక్కువగా శాంతి భద్రతల సమస్యలు తలెత్తడానికి భాజపా-ఆరెస్సెస్ కారణమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఈ క్రమంలో ఆరెస్సెస్‌ను నిషేధించాలన్నది తన వ్యక్తిగత అభిప్రాయమన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ చేసిన విమర్శలను ఖర్గే తిప్పికొట్టారు. 1948లో మహాత్మా గాంధీ హత్య తర్వాత ఆరెస్సెస్‌ను విమర్శిస్తూ పటేల్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ చీఫ్ ఉదహరించారు.

ఉక్కు మనిషి సర్దార్ పటేల్, ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గొప్ప నేతలని ఖర్గే పేర్కొన్నారు. వారు దేశానికి ఎంతో సేవ చేశారని, దేశ ఐక్యతను కాపాడేందుకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పై నిషేధం వ్యాఖ్యలపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. అది తన వ్యక్తిగత అభిప్రాయమన్నారు. మహాత్మాగాంధీ హత్యకు దారితీసిన వాతావరణాన్ని ఆరెస్సెస్ సృష్టించిందని మండిపడ్డారు

ఇదే విషయాన్ని పేర్కొంటూ నాటి హోంమంత్రి పటేల్.. శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీకి లేఖ రాశారని గుర్తుచేశారు. భారత తొలి ప్రధాని నెహ్రూ, సర్దార్ పటేల్‌ల మధ్య గొప్ప సంబంధాలు ఉన్నప్పటికీ.. వారి మధ్య చీలిక తెచ్చేందుకు నిత్యం ప్రయత్నించేవారని దుయ్యబట్టారు. దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన పటేల్‌ను నెహ్రూ ప్రశంసించారని, పటేల్ కూడా నెహ్రూను దేశానికి ఆదర్శంగా అభివర్ణించారని పేర్కొన్నారు. కశ్మీర్ మొత్తాన్ని దేశంలో కలపాలని పటేల్ కోరుకున్నారని, కానీ.. నాటి ప్రధాని నెహ్రూ ఆ ప్రయత్నాలను జరగనివ్వలేదంటూ ప్రధాని మోదీ ఆరోపించడంపై ఖర్గే తీవ్రంగా స్పందించారు. అయితే, ఖర్గే వ్యాఖ్యలపై భాజపా స్పందించింది. దశాబ్దాలపాటు పటేల్ చేసిన సేవలను కాంగ్రెస్ విస్మరించిందని పేర్కొంది.

కెరటం న్యూస్

శనివారం 01- నవంబర్ 2025

# సీపీఎం నేత దారుణ హత్య

## మాజీ ఎంపీ నామ ఖండన



హైదరాబాద్ బ్యూరో, 31 అక్టోబర్ ( కెరటం న్యూస్): ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సీపీఎం సీనియర్ నేత సామినేని రామారావు హత్యకు గురికావడం పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.

ప్రశాంతంగా ఉంటున్న ఖమ్మం లో హత్య రాజకీయాలు సరికావు అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలు సహజం కాని, వాటిని హింసతో ఎదుర్కోవడం ప్రమాదకరం అని నామ పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన దోషులను త్వరితగతిన పట్టుకొని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇటువంటి దారుణ సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు తీసుకోవాలని కోరారు. రామారావు మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులకు నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

# కాపు సీతాలక్ష్మికి పితృవియోగం

## మాజీ ఎంపీ నామ సంతాపం

హైదరాబాద్,31 అక్టోబర్ ( కెరటం న్యూస్): కొత్తగూడెం మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి తండ్రి కల్లూరు మున్సిపాలిటీ వాస్తవ్యులు సత్యనారాయణ మరణవార్త తెలిసి బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు.



సత్యనారాయణ మరణం బాధాకరమని పేర్కొన్న నామ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం కలిగించాలని ప్రార్థించారు.

# ప్లాస్టిక్ రైడింగ్ బోడుప్పల్ మునిసిపల్ చర్యలు




బోడుప్పల్,31 అక్టోబర్ ( కెరటం న్యూస్): బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్న పలు దుకాణాలపై సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, సంగీత మరియు ప్లాస్టిక్ టాస్క్ ఫోర్స్ టీమ్ దాడులు నిర్వహించారు. ఈ దాడులలో నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయించిన దుకాణాలను గుర్తించి, మొత్తం రూ. 35,000/- జరిమానా విధించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణానికి తీవ్రమైన నష్టం జరుగుతోందని, కేన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున దాని వినియోగాన్ని నిషేధించామని తెలిపారు.అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయించే వారిపై భారీ జరిమానాలు మరియు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, స్వచ్ఛమైన ప్లాస్టిక్ రహిత బోడుప్పల్ నిర్మాణానికి సహకరించాలని ఆయన కోరారు.

# ఉక్కు మనిషి పేరు మర్చిన కాంగ్రెస్

- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు.
- ఖమ్మంలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి




ఖమ్మం టౌన్,31 అక్టోబర్ ( కెరటం న్యూస్): దేశాన్ని ఏకం చేసిన పటేల్‌ను కాంగ్రెస్ చరిత్రలో అణగదొక్కింది , స్వాతంత్ర్యానంతరం ఆయనకు తగిన గౌరవం ఇవ్వకుండా, కుటుంబపరమైన రాజకీయాల పట్లే కాంగ్రెస్ దృష్టి పెట్టిందనీ బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఖమ్మం పట్టణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా, జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో సర్దార్ పటేల్ స్టేడియం నుండి మినీ ట్యాంక్ బండ్ వరకు ఐక్యతా ర్యాలీని నిర్వహించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ సర్దార్ పటేల్ లేకపోతే హైదరాబాద్ భారత్‌లో విలీనం కాలేదు. కానీ కాంగ్రెస్ అతని పేరును కూడా చెప్పటానికి సంకోచించింది. బీజేపీ అధికారంలోకి రాకపోయి ఉంటే, పటేల్ విగ్రహం కూడా కట్టబడేది కాదు," అని విమర్శించారు. పటేల్ చరిత్రను తిరిగి వెలుగులోకి తెచ్చిన బీజేపీ, ఆయన విలువలను కాపాడడమే తమ కర్తవ్యం అని వారన్నారు.దేశాన్ని ఏకం చేసిన పటేల్‌ను చరిత్ర పుస్తకాల చివరి పేజీల్లో నెట్టేసింది కాంగ్రెస్. స్వాతంత్ర్యం తర్వాత ఆయనకు తగిన గౌరవం ఇవ్వకుండా, ఒక కుటుంబానికి మాత్రమే ప్రాధాన్యం ఇచ్చింది. పటేల్ దృష్టి, దృఢసంకల్పం లేకపోయి ఉంటే ఈ దేశం నేడు ఒకే జెండా కింద నిలబడేది కాదు" అని వ్యాఖ్యానించారు.దేశం ఐక్యతకు ప్రతీక అయిన పటేల్ విగ్రహాన్ని కట్టింది బీజేపీ ప్రభుత్వం. కానీ కాంగ్రెస్ పాలనలో ఆయన పేరుతో ఒక్క స్మారక చిహ్నం కూడా కట్టలేదు. చరిత్రను వక్రీకరించే పార్టీగా కాంగ్రెస్ మిగిలిపోయింది," అని ఆరోపించారు.కాంగ్రెస్ చరిత్రలో పటేల్ పాత్రను కావాలనే నీరుగార్చింది. కారణం, ఆయన నిర్ణయాత్మక ధోరణి, గాంధీ తర్వాత ఆయనకు ఉన్న ప్రజాదరణ, పార్టీ అంతర్గత రాజకీయాల్లో ఆయనకున్న స్థానం కాంగ్రెస్ కుటుంబానికి అసౌకర్యంగా మారిందని వారు ఆరోపిస్తున్నారు.

పటేల్ చూపిన ఐక్యత మార్గమే నేటి వికసిత భారత్‌కు మార్గదర్శనం చేస్తోందని కోటేశ్వరరావు పేర్కొన్నారు. "ఐక్యత అనేది కేవలం నినాదం కాదు – అది త్యాగం, సంకల్పం, నిబద్ధత ఫలితం. నేటి ప్రభుత్వం అదే దారిలో నడుస్తూ, ప్రజల కలలను సాకారం చేసేందుకు మౌలిక వసతులు, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలతో బలమైన ప్రజాస్వామ్యానికి పునాది వేస్తోంది," అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, వీరవెల్లి రాజేష్, రవి రాథోడ్ ,నకరికంటి వీరభద్రం, గంటేల విద్యాసాగర్ , మందడపు సుబ్బారావు , దొడ్డా అరుణ, దుద్దుకూరు వెంకటేశ్వరరావు, ప్రభాకర్ రెడ్డి, జ్వాలా నరసింహారావు గౌడ్, ఆర్విఎస్ యాదవ్, రజినీ రెడ్డి, డా. బెనర్జీ, మంద సరస్వతి, బోయినపల్లి చంద్రశేఖర్, సురేందర్ రెడ్డి , రామ్ శెట్టి నాగేశ్వరావు, రవి గౌడ్, సైదేశ్వర రావు, బోయినపల్లి సురేష్, జిల్లా పదాధికారులు మండల అధ్యక్షులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నవంబర్ 7న జరిగే పెన్షనర్ల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## టీ ఎస్ జిఆర్ ఈ ఏ. రిటైర్డ్ ఉద్యోగులకు పిలుపు




ఖమ్మం టౌన్,31 అక్టోబర్ ( కెరటం న్యూస్): మిత్రులారా రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 7న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు పెన్షనర్లకు పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత 19 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగులను హార్దిక ఇబ్బందులకు గురి చేస్తున్నదని దీనివలన కొందరు పెన్షనర్లు ఆందోళనతో తనువులు చాలిస్తున్నారని అయినా ప్రభుత్వములో చలనం లేకపోవడంతో ఈ నెల ఏడున హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద పెన్షనర్ల నిరసన ధర్నాను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ప్రతి నెల 700 కోట్లు విడుదల చేయాలని రిటైర్డ్ ఉద్యోగులకు అందరికీ ఆరోగ్య కార్డులను అన్ని ఆసుపత్రులలో అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని పే రివిజన్ కమిటీ రిపోర్టును వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈనెల 7న హైదరాబాదులో పెద్ద ఎత్తున జరిగే పెన్షనర్ల ఆందోళన కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులకు ఏమైనా ఇబ్బందులు జరిగితే దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని రిటైర్డ్ ఉద్యోగులంతా ఈ ఆందోళన కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లోని ఐదు డిఏలను మరియు బకాయిలను వెంటనే విడుదల చేయుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు ఉపాధ్యక్షులు ఉపేందర్ రావ్ జనార్ధన్ దుర్గాదేవి పూర్ణచంద్రరావు సాంబశివరావు రఘుపతి రెడ్డి రాజారావు సెల్డి బాబురావు కృష్ణమూర్తి సత్యనారాయణ తదితరులు హాజరైనారు.

# పరిహారం పేరుతో ఆటలాడకండి..

- పదివేల పరిహారం రైతు అవమానం.
- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు.
- ఖమ్మంలో మున్నేరు వరదబాతులను పరామర్శించిన బిజెపి నేతలు.



ఖమ్మం బ్యూరో,31 అక్టోబర్ ( కెరటం న్యూస్): మొన్నటి తుఫానులు, వరదల కారణంగా పంటలు నష్టపోయి, ఇళ్లు మునిగిపోయి తీవ్ర కష్టాల్లో ఉన్న రైతులు, ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు నిప్పులు చెరిగారు. ప్రభుత్వం ప్రకటించిన కేవలం పదివేల రూపాయల పరిహారం ఏమాత్రం సరిపోదని, ఇది రైతును అవమానించడమేనని ఆయన తీవ్రంగా మండిపడ్డారు.

శుక్రవారం రాత్రి ఖమ్మం నగరంలో పర్యటించిన నారపరాజు రామచంద్రరావు, మున్నేరు పరివాహక ప్రాంతాలలోని వరద బాధితులను స్వయంగా కలిసి, వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ప్రభుత్వంపై ఘాటైన విమర్శనాస్త్రాలు సంధించారు.

### కంటి తుడుపు చర్యలతో ప్రయోజనం లేదు

"పది వేల రూపాయల పరిహారం అనేది రైతు నష్టానికి కాదు, కేవలం ప్రభుత్వం చూపు తప్పించుకునేందుకు మాత్రమే. కంటి తుడుపు చర్యలతో రైతు గుండె నొప్పి తగ్గదు. పంటలు పోయిన రైతులకు సరైన నష్టపరిహారం, వాస్తవ నష్టానికి అనుగుణంగా చెల్లించినప్పుడే వారికి మేలు కలుగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. పంటలతో పాటు ఇళ్లు, ఆశలన్నీ ముంపులో కొట్టుకుపోయినా, ప్రభుత్వం మాత్రం కంటి తుడుపు చర్యలతో పబ్లిసిటీ చేసుకుంటోందని ఆయన ధ్వజమెత్తారు.

### కొనుగోలు కేంద్రాల్లో వైఫల్యం

కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ పట్టాలు లేకపోవడం వల్ల వర్షంలో తడిసి పోయిన ధాన్యం రోడ్డుపైనే పడేయాల్సిన పరిస్థితి రైతులకు ఎదురైందని రామచంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రభుత్వం రైతు పంటను రక్షించడంలో పూర్తిగా విఫలమైంది. కొనుగోలు కేంద్రాల్లో కనీస సదుపాయాలు కూడా లేకపోవడం రైతు ఆత్మాభిమానానికి అవమానం" అని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతుల జీవితాలను గాలికి వదిలేసి, ఓట్ల కోసం పాకులాట ఆపాలని ఆయన హెచ్చరించారు.

### ఆరోగ్యంపై అశ్రద్ధ, సుందరీకరణపై విమర్శ

మున్నేరు పరివాహ ప్రాంతాల్లో ఇళ్లు మునిగిపోవడం వల్ల దోమలు, వాసనలతో ఆరోగ్య సమస్యలు తీవ్రమైనప్పటికీ, హెల్త్ డిపార్ట్‌మెంట్ కనీసం కంటికి కనపడడం లేదని, ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చింత లేదని ఆయన మండిపడ్డారు. సుందరీకరణ పేరుతో పార్కులు, రిటైనింగ్ వాల్ పనులు చేసి చూపు మాయ చేస్తున్నారే తప్ప, నీరు బయటకు వెళ్లే మార్గాలు లేకపోవడం వల్లే నష్టం అధికమైందని ఆయన విమర్శించారు.



### రాజకీయాలు మానుకోవాలి

"మూడు జిల్లాల్లో వరదల ప్రభావం తీవ్రంగా ఉంది. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయి. అయినా ప్రభుత్వం రాజకీయ లాభం కోసం మాత్రమే పర్యటనలు చేస్తోంది" అని ఆరోపించారు. కేవలం ఫోటోలు తీయడం కాదు, రైతుల జీవితాలను రక్షించడమే ముఖ్యమని ఆయన ఉద్ఘాటించారు. రైతు పంటలకు సరైన అంచనా వేయాలని, పత్తి, మిర్చి పంటల నష్టంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

### సత్తుపల్లి ఘటనపై ఆగ్రహం

సత్తుపల్లి సంఘటనపై స్పందిస్తూ, అక్కడ కాంగ్రెస్ నాయకులు కేసులు పెట్టి పార్టీ జనతా పార్టీ కార్యకర్తలను వేధిస్తున్నారని, రాజకీయ ఒత్తిడితో విచారణలు జరుగుతున్నాయని ఆయన మండిపడ్డారు. దోషులను తక్షణం అరెస్టు చేయాలని, ప్రజా సమస్యలను రాజకీయ లాభం కోసం వాడుకోవడం మానుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా స్థానిక పోలీసులు తక్షణమే దోషులను అరెస్టు చేసి తీరాలని డిమాండ్ చేశారు.

మీడియా సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోలి మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కోశాధికారి డి వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నాయకులు సన్నీ ఉదయ్ ప్రతాప్, సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నాయుడు రాఘవరావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నాయకులు మందడపు సుబ్బారావు, దార్ల మల్లేశ్వరి, కొనతం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కెరటం న్యూస్

శనివారం 01- నవంబర్ 2025

# నేరస్తులు ఎంతటి వారైనా శిక్షార్హులే

- సామినేని రామారావు హత్య బాధాకరం
- కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం దారుణం
- హత్యా రాజకీయాలు చేసేది ఎవరో అందరికీ తెలుసు



ఖమ్మం టౌన్,31 అక్టోబర్ ( కెరటం న్యూస్): జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, శాసమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు సామినేని రామారావు హత్య చాలా బాధాకరమని నేరస్తులు ఎంతటి వారైనా శిక్షార్హులే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు లు అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత చరిత్ర చూసుకుంటే కాంగ్రెస్ ఎప్పుడూ హింసా రాజకీయాలను ప్రేరేపించడం ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను చేపట్టలేదని విచారణ పూర్తికాకుండానే కాంగ్రెస్సే హత్య చేసిందని కొంత మంది రాజకీయ నాయకులు ఆరోపణలు చేయడం వారి కుటిల బుద్ధికి నిదర్శనం అని అన్నారు. హత్య జరిగిన సంఘటన తెలియగానే డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖండించి హుటాహుటిన పోలీస్ అధికారులకు విచారణ నిమిత్తం ఆదేశాలు జారీచేయడం జరిగిందని తెలియజేశారు.

పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. పాతర్లపాడు లో జరిగిన హత్యను కాంగ్రెస్ పార్టీకి ఆపాదించాలని చూస్తున్న సిపిఎం నాయకుల వైఖరి బాధాకరం వారి వైఖరిని ఖండిస్తున్నాం.

పచ్చ కామెర్ల వచ్చిన వారికి లోకం అంతా పచ్చగా ఉంటుందని అన్నట్లు... హత్య రాజకీయాలు చేసేది ఎవరు ఏమిటి అనేది ఒక్కసారి గత చరిత్ర చూస్తే గోకినేపల్లి, తెల్లారిపల్లి ఈ జిల్లాలో జరిగిన అనేక ఘటనలు చూస్తే ఎవరు హత్య రాజకీయాలు చేస్తున్నారని ఇట్టే తెలిసిపోతుంది...

ఆ పార్టీ పెద్దలు జరిగిన ఘటనను కావాలని పక్కదారి పట్టించడం చేస్తున్నారు.

జరిగిన ఘటన పట్ల ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి ఆ చర్యను ఖండిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటాం అంటూ దోషులను కఠినంగా శిక్షిస్తాం అని చెప్పారు ..

వెంటనే పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చి పోలీస్ వారిని క్లూస్ టీం, స్నిపర్ డాగ్స్ రంగంలోకి దింపారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఒక గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోతుంది అని ఇలాంటి చర్యలకు దిగింది అని సీపీఎం నాయకులు పోతినేని సుదర్శన్ విమర్శలు చేయడం శోచనీయం.

ఇలాంటి చర్యల వెనుక భట్టి విక్రమార్క ఉండటం వలనే జరుగుతున్నాయి అని చెప్పడం మరి అత్యంత బాధాకరం.

వారు ఇలాంటి మాటలు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించడమే హింస గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదు.

హింస అనేది కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతానికి వ్యతిరేకం... అది జిల్లా ప్రజలందరికీ తెలుసు.

శుక్రవారం పాతర్లపాడు లో జరిగిన హత్యకు కాంగ్రెస్ పార్టీకి గాని అక్కడ లోకల్ నాయకులకు గాని ఎటువంటి సంబంధం లేదు

దోషులు ఎవరైనా ఎంతటి వారైనా అతిత్వరలోనే పట్టుకొని శిక్ష పడే విధముగా చూస్తామని ఆ విధముగా కాంగ్రెస్ పార్టీ కూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

గతంలో వేరే గ్రామం లో జరిగిన హత్య, ఈ హత్య కాంగ్రెస్ పార్టీ చేసింది అని చెపుతున్నారు వారు ఏదైతే చెప్పారో గతంలో హత్య జరిగింది అని ఆ గ్రామంలో కూడా సిపిఎం వారు ఎంతటి భయభ్రాంతులకు గురిచేసినా అక్కడ కూడా మొన్న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఇచ్చి ప్రజలు మీ అబద్ధపు మాటలను, మీ ద్వంద చర్యలను వ్యతిరేకించారు..

ఇక్కడ కూడా అలాంటి విధంగానే ఉంటుంది కొద్ది రోజుల్లోనే ఆ దోషులను పట్టుకొని శిక్షించే విధంగా కాంగ్రెస్ పార్టీ చూస్తుంది

దయచేసి రాజకీయాలను శవరాజకీయాలుగా మార్చోదని..

భవిష్యత్ లో ఇలాంటి శవ రాజకీయాలను ఎవరు ప్రోత్సహించోదని మీడియా ద్వారా వారిని కోరుతున్నాము

పోట్ల నాగేశ్వరరావు కామెంట్స్

ఈ జిల్లాలో హింస తోనే రాజకీయాలు చేసిన పార్టీలు కొన్ని ఉన్నాయి.

హింస తోనే ఎదైనా సాధించవచ్చు అని పార్టీలు అనేక ప్రాంతాల్లో ఉన్నాయి.

హింసను నమ్మిన ఆ సిపిఎం పార్టీ వారే హింసకు పాల్పడ్డారు తప్పా.

సమాజానికి కలుసితం చేయాలని మరే పార్టీ చూడలేదు.

సిపిఎం పార్టీ తప్పించి మరే పార్టీ కూడా హింసను ప్రోత్సహించదు...

42 ఏళ్లుగా నేను జిల్లా రాజకీయాలు చూస్తున్నా వారితోనే ప్రారంభమైన హింసా రాజకీయాలు వారితోనే అంతం అయ్యాయి అని అనిపిస్తుంది ప్రస్తుత రాజకీయాలు చూస్తే తెలుస్తుంది...

కేవలం వీరు వారు మనుగడ కోసమే ఇలాంటి పనులు చేస్తున్నారు..నిర్మాణాత్మక పాత్ర పోషించలేకపోతున్నారు...

ఈ రకమైన పరిస్తితుల్లో ప్రశాంతంగా ఉన్న జిల్లాలో ఈ తరహా ఘటనలు ఎప్పుడో మర్చిపోయాం....

వ్యక్తిగత ఘటనలను,ఎటువంటి ఆధారాలను లేని విషయంలో దోషులు ఇంకా దొరకని ఈ ఘటనలో రాజకీయ ఆరోపణలు చేయడం చాలా పెద్ద దుర్మార్గమైన రాజకీయ చర్య.

వారు ముందుగానే ఊహించుకొని ఎవరి మీద దుమ్మెతి పోస్తే వారికి రాజకీయ ప్రయోజనం వస్తుంది అని చేసే ఆరోపణలు ఇది రాజకీయాల్లో మంచి పద్ధతి కాదు....

నిజానిజాలు బయటకు వచ్చే అంతవరకు వారికి ఓపిక ఉండాలి

భట్టి ఎక్కడ కూడా హింసను ప్రోత్సహించరూ...

భట్టి గారు గాంధేయ వాదంలో రాజకీయాలు చేస్తున్నారు.

భట్టిపై ఇలాంటి ఆరోపణలు చేయడం అని వారు చేసిన విమర్శలు విరమించుకోవాలి.

ఎంత తొందరపడి నిజం తెలిసిన రోజున వారు వెనుకకు తీసుకోలేని ఆరోపణలు చేశారు ఈ రాష్ట్రంలో అత్యున్నత స్థాయిలో ఉన్న వ్యక్తి మీద ఆరోపణలు చేయడం సరైంది కాదు. మీరందరూ సంయమనం పాటించండి పోలీస్ లు వారి పని వారిచేస్తున్నారు కచ్చితంగా దోషులను బయటకు తీస్తారు అప్పటి వరకు మీరు తొందరపడి ఆరోపణలు చేయరాదు.

ఈ హత్యలో రాజకీయ పరమైన అంశాలు ఉన్నాయా లేదా అనేది కూడా సిపిఎం పార్టీ వారు పరిశీలన చేశారా లేదా చేస్తే వారు నిజంగా ఇలాంటి ఆరోపణలు చేసే వారు కాదేమో... మీలాంటి పార్టీ ఇలాంటి ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ లు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ 41 వ వర్ధంతి వేడుకలు

ఖమ్మం టౌన్,31 అక్టోబర్ ( కెరటం న్యూస్): ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు భారత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ41 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, నాయకులు తుమ్మల యుగంధర్, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి మరియు శ్రేణులతో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళు లు అర్పించినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ....

భారతదేశంలో మొట్టమొదటి మహిళా ప్రధానిగా సుస్థిరమైన పరిపాలనను అందించిన ఘనత ఇందిరా గాంధీ గారిదే.. ఆమె అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు గరీబ్ హటావో, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి





కోసం 20 సూత్రాల పథకాలు అనేక రకాల సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రపంచంలో మన దేశాన్ని అగ్రగామిగా నిలిపిన గొప్ప నాయకురాలు, సంస్కర్త, ఇందిరా గాంధీ గారిని ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు, అనంతరం పాత మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఇందిరాగాంధీ గారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, కార్పొరేటర్లు రాపర్తి శరత్, లింగాల రవికుమార్, కొంటెముక్కల నాగేశ్వరరావు, నరాల నరేష్ నాయుడు, గజ్జి సూర్యనారాయణ, చల్లా ప్రతిభారెడ్డి, సుకన్య, అన్నపూర్ణ, భూక్యా సురేష్ నాయక్, గడ్డం వెంకటయ్య, ధోన్ వాన్ వెంకట్రావు, రజ్జీ భాయ్, సాయి కుమార్, వసీం, మహమూద్, నూకారపు వేంకటేశ్వరరావు, ఫజల్ విప్లవకుమార్ పటేల్, ప్రసాద్, నర్సయ్య, బెజ్జం గంగాధర్, జాని తదితర నాయకులు పాల్గొన్నారు.

## మూడు పార్టులుగా సీజన్ 5 'స్ట్రేంజర్ థింగ్స్' ట్రైలర్ రిలీజ్

ప్రపంచవ్యాప్తంగా ఓటీటీ ప్రేక్షకులను ఉర్రూతలూగించిన వెబ్ సిరీస్‌లలో 'స్ట్రేంజర్ థింగ్స్' సిరీస్‌కు ప్రత్యేక స్థానం ఉంది. మొదట్లో ఇంగ్లీష్‌లోనే అందుబాటులో ఉన్న ఈ సిరీస్, అనంతరం తెలుగుతో పాటు పలు భారతీయ భాషల్లో డబ్బింగ్ వెర్షన్ కూడా విడుదలై ఆదరణ పొందింది. ఇప్పటికే నాలుగు సీజన్‌లు వచ్చిన ఈ వెబ్ సిరీస్ తాజాగా ఐదో సీజన్‌ని తీసుకురాబోతుంది. వాల్యూమ్ 1, వాల్యూమ్ 2, ఫినాలే అంటూ మూడు పార్టులుగా ఈ సీజన్ రాబోతుండగా.. మొదటి పార్ట్ నవంబరు 26న, రెండో పార్ట్ డిసెంబరు 25న, మూడో పార్ట్ డిసెంబరు 31 విడుదల చేయబోతున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది. ఈ సందర్భంగా సీజన్5 కి సంబంధించిన ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది.

ఈ వెబ్ సిరీస్ కథ విషయానికి వస్తే.. అమెరికాలోని హాకిన్స్ అనే ఓ చిన్న ఊరిలో విల్, మైక్, డస్టిన్, లూకస్ అనే నలుగురు పిల్లల జీవితం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఓ రోజు వీరికి 'ఎలెవన్' అనే అమ్మాయి కనిపిస్తుంది. తమతో కలిసిన ఈ అమ్మాయికి అసాధారణ శక్తులు (సూపర్ పవర్స్) ఉన్నాయని తెలుసుకున్న ఆ పిల్లలు, ఆమెతో స్నేహం చేస్తారు. ఎలెవన్




శక్తుల సహాయంతో వీరంతా కలిసి తమ ఊరికి ప్రపంచానికి ఎదురయ్యే భయంకరమైన ప్రమాదాలను, అంతుచిక్కని శక్తులను ఎలా ఎదుర్కొన్నారు? ఈ క్రమంలో ఎలాంటి పరిణామాలు జరిగాయి? అనే అంశాలతో ఈ సిరీస్ ఆసక్తికరంగా సాగుతుంది. ఇక ఈ చివరి సీజన్ సిరీస్‌కు ఎలాంటి ముగింపునిస్తుంది? అనేది తెలుసుకోవాలంటే.. నవంబర్ 26 వరకు వేచి చూడాలి.

## జోష్‌లో 'పూరి సేతుపతి'..



కోలీవుడ్‌తోపాటు టాలీవుడ్‌లోనూ మంచి క్రేజ్ సొంతం చేసుకున్న నటుడు విజయ్ సేతుపతి. ఆయన హీరోగా తెరకెక్కిన పూరి జగన్నాథ్ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. తాజాగా దీనిపై దర్శకుడు ఓ అప్‌డేట్ పంచుకున్నారు. ఈ సినిమాకు హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించనున్నట్లు వెల్లడిస్తూ ఓ ఫొటోను షేర్ చేశారు.

ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. వరుస అప్‌డేట్‌లతో ఆసక్తి పెంచుతున్నారు. తాజాగా ఈ చిత్రానికి నేషనల్ అవార్డు విన్నర్ హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించనున్నట్లు వెల్లడించారు. యాక్షన్, భావోద్వేగాలను మిళితం చేసే సంగీతం కోసం అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా సినిమాలకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించి, మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ . ప్రస్తుతం ఆయన ప్రభాస్ హీరోగా రానున్న స్పిరిట్‌కు మ్యూజిక్ అందిస్తోన్న విషయం తెలిసిందే.

పూరి జగన్నాథ్- విజయ్ సేతుపతి మూవీ విషయానికొస్తే.. పాన్ ఇండియా స్థాయిలో ఇది విడుదల కానుంది. సంయుక్త కథనాయికగా నటిస్తున్నారు. సీనియర్ నటి టబు కీలకపాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాకి 'బెగ్గర్' టైటిల్ పరిశీలనలో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. త్వరలోనే దీని టైటిల్ టీజర్ విడుదల కానుంది.

## మలయాళం హిట్ తో తమిళ్ లో దూసుకెళ్తున్న బ్యూటీ

హలోతో కెరీర్ స్టార్ట్ చేసిన కళ్యాణి ప్రియదర్శన్ క్రేజ్‌ను ఆకాశానికి లేపిన ఫిల్మ్ లోక. 30 కోట్లతో తెరకెక్కిన ఈ మలయాళ సినిమా 300 కోట్లను రాబట్టుకుని మాలీవుడ్ ఆల్ టైం హయ్యెస్ట్ గ్రాసర్ చిత్రంగా నిలవగా సౌత్‌లో అత్యధికంగా వసూళ్లు చేసిన ఫీమేల్ ఓరియెంట్ చిత్రాల్లో ఫస్ట్ ప్లేసును ఆక్యుపై చేసింది. ఇప్పుడు ఓటీటీ బాట పట్టింది ఈ ఫిల్మ్. లోక అక్టోబర్ 31 నుండి జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుంది.

లోకతో కళ్యాణి ప్రియదర్శన్ క్రేజే కాదు.. కెరీర్ కూడా స్పీడ్ అందుకుంది. అయితే మలయాళం కన్నా కోలీవుడ్‌లో బిజీగా మారింది ఈ కేరళ కుట్టీ. లోక రిలీజ్‌కు ముందే జయం రవి జీనీ ప్రాజెక్టు చేతులో ఉండగా కార్తీ మార్షల్ సినిమాకు కూడా కమిటయ్యింది. తమిళ డైరెక్టర్ తెరకెక్కిస్తోన్న ఈ సినిమా 1960లో రామేశ్వరం బ్యాక్ డ్రాప్ స్టోరీగా ఉండబోతుందని టాక్. ఈ మధ్యే షూటింగ్ స్టార్ట్ చేశారు మేకర్స్. పాన్ ఇండియాలో రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నారు. తాజాగా మరో తమిళ సినిమాకు కళ్యాణి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ వినిపిస్తుంది. శివకార్తికేయన్‌తో మరోసారి జోడీ కట్టబోతోందని కోలీవుడ్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. పరాశక్తి తర్వాత శివకార్తికేయన్ హీరోగా వెంకట్ ప్రభు డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. ఇందులోను కళ్యాణి ప్రియదర్శన్ ఫిక్సైనట్లు బజ్. శివ అండ్ కళ్యాణి గతంలో హీరో అనే ఫిల్మ్‌లో కలిసి నటించారు. లోక హిట్ కు ముందు లేడి ఓరియెంటెడ్ ఫిల్మ్స్, మిడ్ రేంజ్ సినిమాలు చేస్తూ వచ్చిన కళ్యాణి ఇప్పుడు స్టార్ హీరోల సినిమాలు చేస్తోంది. ఒక ఒక హిట్ ఆమె కెరీర్ ను బూస్ట్ చేసింది.

